# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 510 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శనివారం.08 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4






నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు

## ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల చేష్టలు చుంచు కుమార్

## అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షుడు

## చీకటిని వదిలిపెట్టు విద్యతో జ్యోతిని వెలిగించు



**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి నవంబర్ 7:**

ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు 'ఫీజు రీయింబర్స్‌మెంట్' ప్రత్యక్ష సమస్యను కారణంగా చూపించుకొని ఆ సమూహంగా సంక్షోభాన్ని సాగిస్తున్న సందర్భంలో ఆ సిండికేట్ చర్యలు విద్యార్థుల భవిష్యత్తును అగ్నిగుండానికి ఆహుతి చేస్తున్నారని చుంచు కుమార్ తీవ్రంగా మండిపడ్డారు.

ప్రభుత్వ నిధుల ఆలస్యం తప్పుడు కారణమై ప్రజల జీవితాలను బలవంతంగా బంధించడమేమని ఆయన ప్రశ్నించారు ు "విద్యను వ్యాపారంగా మార్చడం సిగ్గుచేటు."

సమస్య ప్రశ్న పదునత్వం, కాస్త యజమానుల అలసత్వం

చుంచు కుమార్ సూటిగా ప్రశ్నలు వేసేరు ు ఇవి విద్యావ్యవస్థపై పరపాటి ప్రశ్నలు:

1. ల్యాబ్-ఫ్యాకల్టీ-లైబ్రరీ వాస్తవం: మీ వద్ద సరైన ల్యాబ్‌లు, సాఫ్ట్‌వేర్, టూల్స్ వుంటాయా, లేక పేరుకు మాత్రమే వసతలు అంటారా?

2. నిర్వహణ ప్రమాణాలు:

ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పరికరాలు, లైసెన్సులు అమలయ్యాయా? వివరాలు అన్ని ప్రజలకు చూపగలరా?

3. ఫ్యాకల్టీ యథార్థత: సరిపడా నెలకొల్పబడిన ఉపాధ్యాయులే మీ వద్ద ఉన్నారా? బయోమెట్రిక్ జాబితాలు నిజమేనా లేక నకిలీ నిర్ధారణలతో మోసం జరుగుతుందా?

4. ప్లేస్‌మెంట్ ట్రాన్స్పరెన్సీ:

మీ క్లైమ్ చేసిన ప్లేస్‌మెంట్ల వివరాలు, వేలైన రికార్డులు అన్ని చూపించగలరా? ఎంతమంది నిజంగా ఉద్యోగాల వచ్చారు?

5. హాజరు-ఫీజు వ్యవహారాలు:

హాజరు శాతం, ప్రాజెక్ట్ మాదిరి పేర్లతో విద్యార్థుల వద్ద నుంచి అదనపు చెల్లింపు వసూలు చేస్తున్నారు? సంఖ్యలు ప్రస్తావించగలరా?

6. ట్రైనింగ్ లోపం:

కళాశాలే ప్రాథమిక ట్రైనింగ్ అందించకపోవడం వల్లే విద్యార్థులు బయట ట్రైనింగ్‌కి వెళుతున్నారా? ఎందుకు?

7. డొనేషన్లు-ఫీజుల గణాంకాలు:

వసూలు చేసిన డొనేషన్లు, ఫీజుల పూర్తి లెక్క మీరు పబ్లిక్‌గా విడుదల చేస్తారా?

8. నకిలీ గుర్తింపుల ఆరోపణలు:

కొద్ది కొద్ది నకిలీ (కోర్స్ ఫైల్‌లు, గుర్తింపు పత్రాలు) ఉన్నాయని శిక్షకులు/విద్యార్థులు ఆరోపిస్తే మీకు స్పందన ఏంటి?

9. సిండికేట్ బాధ్యత:

ఒకసారిగా ఒకదాని వెనుక పెద్ద యాజమాన్య సమితి ఉంటే, విద్యార్థుల బాధ్యత ఎవరికీ? మీరు దీన్ని పారదర్శకంగా పరిష్కరించగలరా?

10. విద్యా శ్వేత పత్రం సిద్ధత:

మీరు నిజంగా బెంగ పడితే పరిస్థితి ఏంటి ు ఫ్యాకల్టీ సంఖ్య, ల్యాబ్ వివరాలు, రీసెర్చ్ సెంటర్లు, వసూలు వివరాలు, ప్లేస్‌మెంట్ రికార్డులు పబ్లిక్ చేయగలరా?

"విద్యే సంపద, దానిని వ్యాపారంగా చేయుడం మహాపాపం." ు చుంచు కుమార్

అగ్రహం వెనుక యథార్థాలు

చుంచు కుమార్ ఆవేశం ఎందుకు? ఆయన చైతన్యంగా మూల కారణాలను వెల్లడిస్తూ చెప్పినవి:

హాజరు శాతం పేరుతో అదనపు ఫీజులు వసూలు చేసే అవాళ్ళు.

ల్యాబ్‌లు, పరికరాలు, ఫ్యాకల్టీ జనరల్‌గా లేకపోవటం.

నిజాయితీ లేనట్టుగా కనిపించే పత్రాలతో గుర్తింపుల మాయాజాలం.

కళాశాలల్లో నాణ్యమైన ట్రైనింగ్ లేకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ ట్రైనింగ్‌కి వెళ్ళి పెద్దగా డబ్బు ఖర్చు చేస్తున్నారు ు ఇదే అసలు బాధ్యత.

"విద్యా శ్వేత పత్రం"

సమాజానికి చూపించాల్సిన అవసరం

చుంచు కుమార్ డిమాండ్ చేస్తారు: ప్రతి కళాశాల విద్యా శ్వేత పత్రం విడుదల చేయాలి. అందులో ఉండవలసిన ముఖ్యాంశాలు: ఫ్యాకల్టీ సంఖ్య-అర్హతలు, ల్యాబ్ పరికరాల జాబితా, రీసెర్చ్-సెంటర్ సమాచారం, వసూలు-డొనేషన్ల లెక్క, ప్లేస్‌మెంట్ రికార్డులు, నిజ విద్యార్థి లబ్ధిదారుల వివరాలు.

"నిజమైన నాణ్యత ఉంటే దాచేది ఏముంది? చూపించండి మీ నిజాయితీని." ు చుంచు కుమార్

రాజకీయ-ప్రశ్నా మూల్యం ు ప్రభుత్వం సీరియస్ కు కారణం

సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

"విద్యను వ్యాపారంగా చూస్తే కుదరదు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే తాట తీస్తాం. విడతల వారీగా నిధులు విడుదల చేస్తాం ు తమాషాలు సహించం."

ప్రముఖ నేతల హెచ్చరిక, జవాబుదారుల బాధ్యత ు ఈ సంఘటనను ప్రజాస్వామ్య పరీక్షగా నిలబెట్టి తక్షణమే పరిష్కారం కోరుతోంది.

ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల సిండికేట్ చర్యలు విద్యార్థుల భవిష్యత్తును నష్టం చేస్తున్నాయని చుంచు కుమార్ ఆరోపణలు.

పారదర్శకత కోసం విద్యా శ్వేత పత్రం తక్షణమే రిలీజ్ చేయాలి.

ప్లేస్‌మెంట్, ల్యాబ్, ఫ్యాకల్టీ, డొనేషన్ల పూర్తి వివరాలు పబ్లిక్ చేయాలని డిమాండ్.

సీఎం రేవంత్ హెచ్చరిస్తున్నారు: "విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే ఉపేక్షించం."

ఇది ప్రభుత్వం-ప్రైవేట్ వివాదం కాదు ు విద్యార్థుల భవిష్యత్తు సేవతో కూడిన సామాజిక పోరాటం.






# నేథర్లాండ్ విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి ఇండియా చేరుకున్న మంత్రి సీతక్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 7**

హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కలుసుకొని ఘన స్వాగతం పలికిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...

# తెలంగాణ ప్రభుత్వానికి కాంట్రాక్టర్లు, బిల్డర్లు అల్టిమేటం జారీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

నవంబర్ 7 పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, లేదంటే డిసెంబర్ 1 నుండి అన్ని పనులు నిలిపివేస్తామని హెచ్చరిక తెలంగాణ ప్రభుత్వం గత రెండేళ్లుగా కాంట్రాక్టర్లకు రూ. 18 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్న బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బీఐఏ) కాంట్రాక్టర్లు, బిల్డర్లు తమ ఆస్తులను తాకట్టు పెట్టి, అధిక వడ్డీకి రుణాలు తెచ్చి నిర్మాణ పనులు చేస్తున్నారని, వారిని ఈ ప్రభుత్వం రోడ్డున పడేస్తుందని అసహనం వ్యక్తం చేసిన బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే, డిసెంబర్ 1వ తేదీ నుండి అన్ని ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న నిర్మాణ పనులను ఆపేస్తామని హెచ్చరించిన బీఐఏ










# ఎపిఐఐసికి 15 మంది డైరెక్టర్లు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి : రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక వనరుల సంస్థకు కొత్తగా 15 మందిని డైరెక్టర్లుగా నియమిస్తూ పరిశ్రమలశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొరడా భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, చల్లా లక్ష్మీ ప్రసాద్, చెన్నమల్ల చంద్రశేఖర్, దోమా జగదీష్‌గుప్తా, గొల్లపూడి పెద్దిరాజు, కద్లి గోపాలరావు, జి ప్రేమ్‌కుమార్, కంచర్ల మాధవి, కనికళ్ల చిరంజీవి, మండలి రాజేష్, పాతూరి నారాయణస్వామి మహేష్, ప్రసాద్‌రెడ్డి, వంగూరు సంతోష్‌కుమార్, మార్గాని సత్యనారాయణ్‌ను నియమించారు.

# విద్యను వ్యాపారం చేస్తామంటే కుదరదు -ప్రైవేట్ కాలేజీలకు సీఎం రేవంత్ వార్నింగ్

**హైదరాబాద్, నివాస్ న్యూస్**

నవంబర్ 07తమాషాలు చేస్తే.. తాట తీస్తా. ఏది పడితే అది చేస్తే ఊరుకోవాలా? విడతల వారీగా నిధులు విడుదల చేస్తాం. విద్యార్థుల జీవితాలతో ఆటలాడితే ఉపేక్షించం. కాలేజీలు మూసివేస్తామంటే ఊరుకునేది లేదు. విద్యను వ్యాపారం చేస్తామంటే కుదరదు. మీరు ఏ రాజకీయపార్టీతో అంటకాగుతున్నారో మాకుతెలుసు. సంఘాలు అంటూ పైరవీల కోసమే వస్తున్నారు. అరోరా కాలేజీ రమేష్‌కి ఎన్ని అనుమతులు ఇవ్వాలి. సహకరించాల్సిన వాళ్లే కాలేజీలు బంద్ చేశారు. వచ్చే ఏడాది ఎన్ని డొనేషన్లు తీసుకుంటారో చూద్దాం. రేపు ఫీజులు అడగకుండా ఉంటారా?" – ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల జాప్యంతో ఇంజనీరింగ్ కాలేజీలు బంద్ పాటించడంపై సీఎం రేవంత్







# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875


# లచ్చి రామ్ నాయక్ పై చీటింగ్, క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



కురవి నవంబర్ 07(నివాస్ న్యూస్ )లచ్చిరాం నాయక్ తన పలుకుబడిని ఉపయోగించి కంబాల సాయిలు పట్టా భూమిలో సిసి రోడ్డు పోయడంతో మనస్థాపానికి గురై సంపత్ ఆత్మహత్య చేసుకోవడంపై క్రిమినల్ కేసు అధికారులను తప్పదో పట్టించడంపై చీటింగ్ చీటింగ్ కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు కురవి శివారులోని మాదాపురం గ్రామ వాసి అయిన కంపాల సాయిలు పట్టా భూమిలో సిసి రోడ్డు పోయడాన్ని తట్టుకోలేక అతని కుమారుడు సంపత్ అనేక సార్లు లచ్చిరాం నాయకులు సిసి రోడ్డు వేయ ద్దు అని వేడుకున్న తన పలుకుబడిని ఉపయోగించి రాత్రికి రాత్రి సీసీ రోడ్డు వేయడంతో ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటనకు కారణమైన భూమిని పరిశీలించిన సిపిఐ బృందం నాయకులు నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జనావాసాలు లేని తమ సొంత కోళ్ల ఫామ్ కోసం శాసనసభ్యులు అధికారులను పక్కదోవ పట్టించి సీసీ రోడ్డు అక్రమంగా మంజూరి చేయించుకొని పట్టా భూమిలో నుంచి సీసీ రోడ్డు వేయడంతో, తన పలుకుబడితో భయభ్రాంతులకు గురి చేయడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు అధికారులు సమగ్ర విచారణ చేసి ప్రజాధనాన్ని కేవలం తమ సొంత కోళ్ల ఫారం కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అధికారుల తప్పుదోవ పట్టించి పట్టా భూమి ఉన్న వ్యక్తిని బెదిరించి సిసి రోడ్డు వేయించడం పై చీటింగ్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న ,కొరవి గ్రామ కార్యదర్శి తుర్క రమేష్, నాయకులు బుడమ వెంకన్న ,కన్నే వెంకన్న, కొలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ప్రమాదంలో పైలట్ తప్పిదం లేదు

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం దేశం మొత్తాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ప్రమాదంలో మరణించిన ప్రధాన పైలట్ సుమీత్ సభర్వాల్ తండ్రి పుష్కరాజ్ సభర్వాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ క్రమంలో కేంద్రం, డిజిసిఎలకు నోటీసులు జారీ చేసింది.

ఎయిరిండియా ప్రమాదంలో మృతి చెందిన 260 మందిలో కెప్టెన్ సుమీత్, కో-పైలట్ క్లైవ్ కుందర్‌లు కూడా ఉన్నారు. ఈ కేసును న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు కోరుతూ.. సుమీత్ తండ్రి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రమాదానికి గల కారణాన్ని నిర్ధారించడంతోపాటు ఘటనపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేస్తూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు. ఈ విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఈ ప్రమాదం జరగడం దురదష్టకరం. మీ కుమారుడిని నిందిస్తున్న భారాన్ని మీరు మోయకూడదు. అతడిని ఎవరూ నిందించలేరు. ఈ ప్రమాదానికి పైలట్‌ల తప్పిదమే కారణమని దేశంలో ఎవరూ విశ్వసించడం లేదు. ఆయనపై అలాంటి ఆరోపణలు రాలేదు. ప్రమాదంపై జరిగిన ప్రాథమిక దర్యాప్తులో ఇద్దరు పైలట్ల మధ్య సంభాషణ మాత్రమే బయటకు వచ్చింది' అని పేర్కొంది.

ఈ క్రమంలోనే పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌తో పాటు ఇతర అధికారులకు నోటీసులు జారీ చేసింది. దీనిపై తదుపరి విచారణ నవంబరు 10కి వాయిదా వేసింది.

# జిల్లా ఎస్పీ చేతుల మీదుగా యాంటీ డ్రగ్ అడిక్షన్ పోస్టర్ విడుదల



**మహబూబాబాద్ జిల్లా నవంబర్ 07(నివాస్ న్యూస్):**

ప్రముఖ యూట్యూబర్ అనిల్ కుమార్ యాదవ్ దేశ్ ముఖ్ డ్రగ్స్ కి వ్యతిరేకంగా ఒక మంచి కార్యక్రమానికి తెరలేపడం జరిగింది. ఈయన గత ఏడాది నుండి కూడా ఈ మద్యం, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ..సమాజంలో ఎంతో మంది యువకులు ఈ డ్రగ్స్ బారిన పడుతూ వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. దీని కోసం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదుగా %ూాత్‌ఱ ఐతీబస్త్ర ాూౕఎంఱఎ్‌ఱశీఅ% అనే పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది..ఈ యాంటీ డ్రగ్ అడిక్షన్ గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ..యువకుల్లో, ప్రజల్లో ఈ డ్రగ్స్ ను అరికట్టే విధంగా ఆయన పూనుకున్నట్లు తెలియజేశారు.. దీనికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా. రామ్ చందర్ నాయక్ కూడా దేశ్ ముఖ్ కి ఫోన్ చేసి అభినందించడం జరిగింది..

# కేరళ తరహా కల్లుగీత పాలసీని తెలంగాణలో అమలు చేయాలి..

### కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి.

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కేరళ తరహా కల్లుగీత పాలసీని తెలంగాణలో అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కేరళ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత పాలసీలో 8.98% ఆల్కహాల్ ను కలుపుకునే అనుమతిని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని,కేరళ ప్రభుత్వం ప్రస్తుతం ఈ తీర్పును అమలు చేస్తున్నదని తెలంగాణలో కూడా కేరళ తరహా కల్లుగీతపాలసీని అమలు చేసి మద్యంతో పోటీ పడలేని కల్లుగీత వృత్తిని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలలో టి.ఎఫ్.టి కి లేదా కల్లుగీత సొసైటీలకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కుంచల కైవల్య రెడ్డి ప్రతిష్టాత్మక వ్యోమగామి శిక్షణకు ఎంపికైంది




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 7

వేలాది మంది పోటీని తట్టుకుని ఈ శిక్షణకు అర్హత సాధించింది. అమెరికాలోని ఫ్లోరిడాలో నాలుగేళ్ల పాటు కైవల్యకు ఆస్ట్రోనాట్ శిక్షణ ఇస్తారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఖగోళ నిపుణులు, వ్యోమగాములు శిక్షణ ఇవ్వనున్నారు. ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేస్తే.. 2029లో అంతరిక్షంలోకి వెళ్లే అవకాశం ఉంది. కాగా కైవల్య రెడ్డి 2023లోనూ ఓ నాసా ప్రోగ్రామ్‌కు ఎంపికై.. వ్యోమగామి శిక్షణ తీసుకుంది.

# పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల లో 150 సంవత్సరాల వందేమాతరం ఉత్సవాలు ఘనంగా నిర్వహణ







నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:%ొ%స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్, పాల్వంచ నందు శుక్రవారం నాడు 150 వసంతాల వందేమాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ ప్రసంగిస్తూ బంకించంద్ర ఛటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం, అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణన్నినాదంగా ఉపయోగపడిందని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయగేయంగా భారత ప్రభుత్వం స్వీకరించింది అని తెలిపారు.కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పొట్లపూవు శ్రీనివాసరావు ప్రసంగిస్తూ వందేమాతరం1875 సంవత్సరంలో నవంబరు7న వ్రాయబడిందని, బంకించంద్ర చటర్జీ బెంగాలీ నవల ఆనందమఠ్ లో భాగంగా1882లో మొదటిసారి ప్రచురించబడిందని తెలిపారు.ఈరోజు వరకు 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వందేమాతరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించడంతో పాటు వందేమాతరాన్ని కళాశాలలో అందరూ ముక్తకంఠంతో ఆలపించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.మాధవి,డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ యన్.శ్రీదేవి, దేవసాని రమేష్, డాక్టర్ నియాజ్,పారెల్లి శ్రీనివాస్, బాబ్జీ, దీపికా,విమల తేజావత్ రమేష్, తేజస్విని, ధర్మారావు, వెంకటకృష్, బి.రమేష్, ఏసురత్నం,కరిమా వకుల ఆఫీస్ విభాగం నుండి శివ,నరేష్, కమలాకర్,వేణు, బాలా, రమణమ్మ, పార్వతి,పవన్,భుక్యా శ్రీనివాస్ ఇతర కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# వందేమాతరం 150 సంవత్సరాలు జిల్లా వ్యాప్తంగా ఒకేసారి వందేమాతరం గీతాలాపన : నారాయణపేట జిల్లా ఎస్పీ

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లలో ఉదయం 10:00 గంటలకు వందేమాతరం గీతాన్ని గౌరవప్రదంగా ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ శివ శంకర్, ఆర్ ఐ. నరసింహ ల ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని దేశభక్తి భావాలతో వందేమాతరం గీతాన్ని పాడారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... వందేమాతరం మన జాతీయ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక. ఈ గీతం దేశభక్తిని మళ్లీ మళ్లీ గుర్తు చేస్తుంది" అన్నారు. అదే తరహాలో అన్ని పోలీస్ స్టేషన్లలో కూడా అధికారులు, సిబ్బంది ఉదయం 10:00 గంటలకు గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ.లు వెంకటేశ్వర్లు, నరేష్ పురుషోత్తం, శివ శంకర్ మద్దయ్య, శిరీష,





గాయత్రి, పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

# ఏడు క్వింటాళ్ల పత్తి కొనుగోలు పరిమితిని.ఎత్తివేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూర్. ఆంజనేయులు

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 మాగనూర్ మండలం. పత్తి రైతుల నుండి ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనే పరిమితిని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం మాగనూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ప్రతి రైతు నుండి 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయవలసి ఉండగ, సిసిఐ కేంద్రాలు ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం సరైనది కాదన్నారు.కాపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ 7 క్వింటాళ్ళకు పరిమితం చేశారని, మరి మిగతా పంటను ఎవరు కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. మధ్య దళారుల దోపిడీకి రైతులను బలి చేయడానికే ఇటువంటి పద్ధతులు అనుసరిస్తున్నారని విమర్శించారు.కొనుగోలు కేంద్రాల వద్ద అధికారుల నిర్లక్ష్యానికి రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు తేమ శాతం ఏక్కువ ఉందనే పేరుతో రైతుల నుండి పత్తిని సేకరించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతుల నుండి పూర్తిస్థాయిలో పత్తిని కొనుగోలు చేయకుండా, ఇదే సమయంలో పత్తి దిగుమతులపై సుంకాలను ఎత్తివేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. విదేశాల నుండి ఎగుమతులను ప్రోత్సహిస్తే దేశంలోని స్వదేశీ రైతులు గిట్టుబాటు ధర రాక ఇబ్బందుల పాలవుతారన్న విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. స్వదేశీ రైతుల పొట్ట పొట్టి విదేశీయులుకు ఎర్ర తివాచి పరచడమే దేశభక్తా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం పత్తి కొనుగోలుపై



స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి సీసీఐ కొనుగోలు కేంద్రం దగ్గర పూర్తిస్థాయిలో ప్రత్తి పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వకపోవడం వల్ల రైతుల నిరంతరం ఆందోళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు ఆలస్యం అయ్యే కొద్ది వాతావరణం మార్పుల వల్ల వర్షాలు వస్తే పత్తి నాణ్యత దెబ్బతింటుందని,దీన్ని మరొక కోర్రిగా చూపించి రైతులను ఇబ్బంది చేసే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కాబట్టి తక్షణమే జిల్లా లోని మూడు సీసీ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలును వేగవంతం చేయాలని,ప్రతి రైతు దగ్గర 12 క్వింటాళ్ళు కొనుగోలు చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో రైతులను కలుపుకొని ఆందోళనలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ధన్యవాదాలతో పుంజనూర్ ఆంజనేయులు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణపేట జిల్లా .

# ప్రధానమంత్రి యశస్వి ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం నివాస్ న్యూస్ నవంబర్ 7 ప్రధానమంత్రి యశస్వి (ఎన్.ఎస్.పి) పథకం క్రింద ఉపకార వేతనాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సాధికారత అధికారి ఇ.అనురాధ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని గుర్తింపు పొందిన పాఠశాలలు, కళాశాలల్లో 9, 10, ఇంటర్మీడియట్ చదువుతున్న బీసీ, ఈబీసీ కులాలకు చెందిన విద్యార్థులు ఈ నెల నవంబర్ 15వ తేదీ లోపు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఇతర వివరాల కోసం




జిల్లా బీసీ సంక్షేమశాఖ కార్యాలయం, కలెక్టరేట్, శ్రీకాకుళంను సంప్రదించాలని అనురాధ తెలిపారు.

# వీధి కుక్కల కేసులో-సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు-పట్టణపురా వీధుల-రహదారుల పైకి కుక్కలు-పసుపులు రాకుండా చర్యలు తీసుకోవాలి

## ప్రజాపక్ష నేత – మెహర్ బాబా!




నివాస్ న్యూస్ : నవంబర్.8 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కిలిక ఆదేశాలు జారీ చేసింది! తిరువూరు పట్టణ మున్సిపాలిటీ అధికారులు సుప్రీం కోర్ట్ జారీ చేసిన ఆదేశాలను! పాటించి-కుక్కలనే కాకుండా పట్టణ పురా వీధుల బజార్లపై చంచరిస్తున్న! పశువులపై కూడా చర్యలు తీసుకొని సుప్రీం కోర్టు ఆదేశాలను గౌరవించే విధముగా చర్యలు తీసుకోవాలి! పట్టణ పుర వీధుల-రహదారుల పైకి కుక్కలు-పశువులు రాకూడదు- సుప్రీమ్! రహదారులపైకి కుక్కలు, పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలి-సుప్రీం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి-సుప్రీంకోర్టు! డ్రైవ్ అమలుపై 8-వారాల్లో స్టేటస్ రిపోర్టు అందజేయాలి-సుప్రీంకోర్టు! స్కూల్స్,బస్టాండ్,రైల్వేస్టేషన్, ఆస్పత్రుల్లోకి కుక్కలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలి-సుప్రీం! వీధి కుక్కల నిర్వహణపై అమికస్ క్యూరీ నివేదికను అమలు చేయాలి-సుప్రీమ్! నివేదిక అమలుపై అఫిడవిట్ దాఖలు చేయకుంటే చర్యలు తప్పవు-సుప్రీం కోర్ట్ ఆదేశాలు! నగర పంచాయతీ అధికారులు తూచా తప్పకుండా పాటించాలి ప్రజా పక్ష నేత-మెహర్ బాబా!

# తిరువూరులో కల్తీ మద్యం లేదు- లేని మద్యం కలహాలను రేప వద్దు- అక్రమ రేషన్ అక్రమ మట్టి మాఫియాలపై వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోండి! నియోజకవర్గ-ప్రతిపక్ష-ప్రజాపక్ష నేత-మెహర్ బాబా!





నివాస్ న్యూస్:నవంబర్.8 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా తిరువూరులో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం అనంతరం శాసనసభ్యులు కొలికపూడి మాట్లాడిన మాటలను ఖండించిన ప్రతిపక్ష,ప్రజాపక్ష నేత మెహర్ బాబా. తిరువూరులో కల్తీ మద్యం లేదని ఎక్కడో జరిగిన కల్తీ మద్యం గురించి ఇక్కడ ప్రస్తావించి కార్యక్రమాన్ని ఇక్కడ నాయకులను (డైవర్ట్)పక్కదోవ పట్టించాలని చూడవద్దని ప్రతిపక్ష ప్రజాపక్ష నేత మెహర్ బాబా మండిపడ్డారు. తిరువూరు నియోజవర్గంలో రేషన్ మాఫియా మట్టి మాఫియా ఇసుక మాఫియా వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయని. ఈ విషయాలపై మీరు కూడా చర్చించారని ఆ విషయాలను గుర్తుంచుకోవాలని మరోసారి గుర్తు చేసిన మెహర్ బాబా. ఈరోజు జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో అదే అక్రమ మట్టి మాఫియా పై వారికి సహకరించిన అధికారులపై ఫిర్యాదు చేస్తే తర్వాత మాట్లాడదామని(డైవర్ట్) దాటావేసిన మీరు పక్క నియోజకవర్గాల్లో జరిగిన మద్యము మాటలను ఇక్కడ చెప్పటం ఆశపదంగా ఉందని ప్రజాపక్ష నేత మెహర్ బాబా వ్యాఖ్యానించారు. మీకు చేతనైతే నియోజకవర్గం లో జరుగుతున్న మాఫియాలపై చర్యలు తీసుకొని ఆ మాఫియాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని. ఈ సందర్భంగా ప్రతిపక్ష,ప్రజాపక్ష నేత మెహర్ బాబా మండిపడ్డారు. నియోజకవర్గంలో ఇరువర్గా నాయకులు చేస్తున్న రాజకీయ విన్యాసాలు అన్ని ప్రజలు.సామాజిక వేతలు.జర్నలిస్టులు అందరూ చూస్తూనే ఉన్నారని త్వరలోనే మీ ఇరు వర్గాల రాజకీయ విన్యాసాల పై తెలుసుకొని అసహ్యించుకునే సమయం ఆసన్నమైందని ప్రతిపక్ష ప్రజాపక్ష నేత మెహర్ బాబా మండిపడ్డారు.

# చీటింగ్ కేసు లో ప్రధాన నిందితులు అరెస్టు

## 140 కోట్లు నష్టపోయిన సుమారు 1139 మంది డిపాజిటర్స్. ప్రధాన నింధితుడు, అతని భార్య కు సహకరించిన 2 ఏజెంట్స్ అరెసు

**విజయవాడ నివాస్ న్యూస్ నవంబర్ 7**



దర్యాప్తులో భాగం గా 10 ప్రత్యేక బృందాలు ఈ కేసులో నష్టపోయిన బాదితులు సుమారు 1355 మంది ను విచారించడం జరిగింది. ప్రధమ ముద్దాయి ఆదిత్య మరియు మిగిలిన ముద్దాయిల యొక్క బ్యాంక్ స్టేట్మెంట్ లను కూడా సేకరించడం జరిగినది. టెక్నికల్ సాక్షాలు సేకరించడమైనదాని నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదిత్య,అతని భార్య సుజాత 2022 వ సంవత్సరం లో "అద్విక ట్రేడింగ్ కంపెనీ" స్థాపించి ?15 లక్షలు పెట్టుబడి పెట్టి, దుబాయి లో ఉన్న "కబానా అకౌంట్" ద్వారా ట్రేడింగ్ ప్రారంభించాడు. మొదట్లో పెద్దగా లాభాలు రాకపోయిన డబ్బులు సంపాదించాలన్న ఆశ తో అధిక లాభాల పేరుతో ఆదిత్య, అతని భార్య వరకు ఇతర ఏజెంట్ల సహాయంతో నెలకు 5% వడ్డీ, ఏజెంట్లకు 3-4% మోసపూరిత హామీ ఇచ్చి ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో డిపాజిట్స్ సేకరించినారు. ట్రేడింగ్‌లో లాభాలు లేకపోయినా కొత్త డిపాజిటర్స్ కట్టిన డబ్బులతో పాత డిపాజిటర్స్ కు వడ్డీ చెల్లించాడు. 2023లో వార్షికోత్సవం నిర్వహించి మరిన్ని డిపాజిట్లు సేకరించాడు. డిపాజిట్స్ సేకరించడంలో కొంత మంది ఏజెంట్స్ లాభాపేక్ష పడి సహకరించినారు. తర్వాత నిధులను "మల్టీ బ్యాంక్ గ్రూప్" అకౌంట్‌కి బదిలీ చేసి వ్యక్తిగత ప్రయోజనాలకు వాడాడు. తన పేరున, తన భార్య పేరున చేరస్తులు మరియు బంగారం కొనుక్కున్నారు. ఏజెంట్స్ కూడా వారి పేరున ఆస్తులు కొన్నారు. విచారణలో 2022 నుండి ఇప్పటి వరకు అద్విక ట్రేడింగ్ కంపెనీ అధిక లాభాల ఆశ చూపి ప్రజలను మభ్యపెట్టి సుమారు 1450 మంది వద్ద నుండి సుమారు 400 కోట్లు డిపాజిట్ లు సేకరించి దానిలో కొంత భాగాన్ని దుబాయి లో ఉన్న క్యాబేనా ట్రేడింగ్ మరియు మల్టీ బ్యాంకింగ్ ఫార్సి వంటి విదేశీ ప్లాట్‌ఫారమ్‌లకు బదిలీ చేసినట్లు తేలింది. డబ్బులకు ఆశ పడి కొంతమంది ఏజెంట్స్ ప్రజల కు అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డిపాజిట్స్ సేకరించడంలో సహకరించినారు. ఆన్లైన్ ట్రేడింగ్ లో సుమారు 14 కోట్లు లాస్ వచ్చిన కొత్తగా సేకరించిన డిపాజిట్స్ నే పాతవారికి వడ్డీ క్రింద ఇచ్చినారు. డిపాజిట్ లలో సుమారు 4 కోట్ల రూపాయిలతో ఆదిత్య చేరస్తులు కొనుగోలు చేసినాడు. డిపాజిట్స్ దారులకు వడ్డీ కట్టలేని స్థితికి వచ్చేసరికి పారిపోయినాడు. విచారణలో అద్విక ట్రేడింగ్ కంపెనీలో మూసివేసే సమయానికి సుమారు 1450 మంది డిపాజిటర్స్, 60 మంది ఏజెంట్స్ ఉండగా వారిలో 1150 మంది డిపాజిటర్స్ నష్టపోయిన డబ్బులు సుమారు 135 కోట్లు, సుమారు 25 ఏజెంట్స్ నస్తపోయింది 9 కోట్లు, మొత్తం 144 కోట్లు ఆదిత్య, అతని భార్య వారికి సహకరించినట్లుగా విచారణలో తెలినది. ఈ కేసు లో ముద్దాయిల యొక్క సుమారు 100 కోట్ల విలువైన చేరస్తులను గుర్తించడమైనది. అరెస్టు చేసి వారి వద్ద నుండి 23 లక్షలు నగదు, 580 గ్రాబంగారం వస్తువులు, 8.3 కేజీ ల వెండి వస్తువులు, టాటా సఫారి కారు, కంప్యూటర్లు స్వాధీనం చేసుకోవడం జరిగినది.

# వందేమాతర గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హెడ్ సిస్టర్ రూబికు మొక్కను అందజేసిన విద్యార్థిని నైనికరజువా

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**



వందేమాతరం రచించి 150 ఏళు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. వందేమాతర గీతాలాపన అనంతరం 6వ తరగతి విద్యార్థిని, ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల హెడ్ సిస్టర్ రూబికు జెడ్ ప్లాంట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ సిస్టర్ రూబి మాట్లాడుతూ "నైనిక రజువా చిన్న వయసులోనే ప్రకృతిహిత దృక్పథంతో మొక్కలు నాటడం, వాటిని ఇతరులకు బహుమతిగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ చైతన్యం ప్రతి విద్యార్థిలో పెరగాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు ఎన్ని మొక్కలు నాటావు, ఎన్ని పంపిణీ చేశావని నైనికను సిస్టర్ రుబీ అడిగి తెలుసుకున్నారు.

# ఢిల్లీ వందేమాతరం గీతం ఒక స్వప్నం, ఒక సంకల్పం ఒక మంత్రం.




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 7**

వందేమాతరం గీతం దేశమాత ఆరాధన, సాధన.. వందేమాతరం మనల్ని పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుంది. వందేమాతరం శబ్దం ఆత్మవిశ్వాసం నింపుతుంది.. వందేమాతరం భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుంది. వందేమాతరం సామూహిక గీతాలాపన అద్భుత అనుభవం.. ఒకే లయ, స్వరం, భావంతో గీతాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుంది. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు జరుపుకొంటున్నాం. వందేమాతరం స్మారకోత్సవాలు దేశ ప్రజలకు ప్రేరణ ఇస్తాయి. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం ప్రధాని నరేంద్ర మోదీ

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

అమలాపురం రూరల్ (కోనసీమ) : క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, అప్రమత్తంగా ఉండాలని బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత సూచించారు. శుక్రవారం అమలాపురం మండలం బండారులంక పిహెచ్ సి వద్ద నుండి సర్పంచ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన ర్యాలీని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ గౌతమి, డాక్టర్ అమృత, అన్నామణి లు క్యాన్సర్ వ్యాధి లక్షణాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ ఈ మాజీ సభ్యులు చింత శంకర్ మూర్తి, పిహెచ్సీ సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన 108 ఉద్యోగి కుటుంబానికి పెన్షన్ పత్రం అందజేసిన జీవీకే సంస్థ అధికారులు

## సంస్థ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు 108 ఉద్యోగులు



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా: జీవీకే ఈఎంఆర్ఐ 108 సేవల్లో విధి నిర్వాహణలో ప్రమాదానికి గురై మరణించిన అభంగాపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తూ శ్రీనివాస్ 2024 మే 5న రోడ్డు ప్రమాదానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2024 మే 8న దురదృష్టవశాత్తు మరణించారు.మృతుడి కుటుంబానికి ఇప్పటికే జీవీకే కంపెనీ తరఫున ?11 లక్షల పరిహారం అందజేయబడింది.108 అంబులెన్స్ సర్వీస్ ల స్టేట్ హెడ్ బి. సుధాకర్ హెచ్ఆర్ హెడ్ శ్రీ కిరణ్ కిషోర్ ఆదేశాల మేరకు, హెచ్ఆర్ విభాగం తరఫున రవీందర్ హైదరాబాద్ ఈఎస్ఐ కార్యాలయాన్ని సంప్రదించి, మృతుడి భార్య, తల్లి మరియు ఇద్దరు పిల్లలకు ప్రతినెల పెన్షన్ అందే విధంగా చర్యలు చేపట్టారు.ఈ రోజు చిక్కడపల్లి బ్రాంచ్ ఈఎస్ఐ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీ బాల సూరి ఆధ్వర్యంలో, మృతుడి భార్య శ్రీమతి కురుమమ్మ, తల్లి బసమ్మ మరియు పిల్లల సమక్షంలో పెన్షన్ సర్టిఫికేట్‌ను అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని, కుటుంబ సభ్యులకు పెన్షన్ ఇప్పించడంలో వారి పాత్ర ఎంతగానో ఉందని కుటుంబ సభ్యులు తెలియజేశారు,నవంబర్ నెల నుండి కుటుంబ సభ్యులైన నలుగురికి ఈఎస్ఐ తరఫున ప్రతినెలపెన్షన్‌అందజేయబడుతుంది. కుటుంబ సభ్యులకు పింఛన్ కోసం కృషి చేసిన స్టేట్ హెడ్ బి. సుధాకర్ కి, హెచ్ఆర్ హెడ్ కిరణ్ కిషోర్ కి, హెచ్ఆర్ రవీందర్ కి, ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి కి, ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్ కి కుటుంబ సభ్యులు మరియు 108 ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హనుమకొండ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నావరద బాధితుల నిరసన






**హనుమకొండ జిల్లా నవంబర్ 7 న్యూస్**

సిపిఎం హనుమకొండ మండల కమిటీ పశ్చిమ ఆధ్వర్యంలో గోపాల్పూర్ గుడిసె వాసుల కు సర్వే చేయాలని వరద బాధితులను ఆదుకోవాలని సహాయక చర్యలు చేపట్టాలని గోపాల్పూర్ రేణుక ఎల్లమ్మ కాలనీ జవహర్ కాలనీ గోపాల్పూర్ కట్టకింది ప్రాంతం వివేక్ నగర్ కాలనీ ప్రగతి నగర్ కాలనీ తులసి బార్ ఏరియా అమరావతి నగర్ కాలనీ సమ్మయ్య నగర్ ఇంజనీరింగ్ కాలనీ టీవీ టవర్ కాలనీ సహాయక చర్యలు ప్రభుత్వం ముమ్మరంగా చేయాలని తెగిపోయిన కరెంట్ పోల్లను కొత్తగా ఏర్పాటు చేయాలని దోమల మందు సానిటేషన్ అన్ని ప్రాంతాల్లో చేసి గుంతలు పడ్డ రోడ్డును యుద్ధ ప్రాతిపదికగా చేయాలని వడ్డేపల్లి నాలా నుండి గోపాల్పూర్ చెరువు వరకు డ్రాప్ వాల్ నిర్మించాలని ఒకే ప్రాంతం మీద వరదను అంతా తీసుకువచ్చి పెట్టడం కాకుండా అన్ని ప్రాంతాలకు నీరు ప్రవహించే లాగా చేయాలని శాస్త్రీయంగా అధ్యయనం చేసి కాలువలను నిర్మించాలని అధికారులను ప్రజా ప్రతినిధులను విజ్ఞప్తి చేయడం జరిగింది. పేద ప్రజలు వేసుకున్న గుడిసెలను వెంటనే సర్వే చేసి వారికి ఆస్తి నష్టము జరిగిన వారందరిని గుర్తించి ఇప్పటికైనా సర్వే చేయాలని ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి వి వీరన్న మాట్లాడారు పేదలు ప్రజా పోరాటాలు తప్ప వేరే మార్గం లేదని సిపిఎం జిల్లా కమిటీ నాయకురాలు ఎల్ దీప ఈ ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజల పట్ల అధికార యంత్రాంగము ఎందుకు సర్వేకు రావట్లేదని నిలదీశారు ఉన్నత వర్గాల కుటుంబాలకి సర్వే చేసి కావాలని ఒక ప్రాంతాన్ని ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు గుడిసె వాసులు పేద ప్రజలు ఎర్రజెండా నాయకత్వంలో సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతామని గోపాలపురం భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి కాపాడుతామని అన్నారు పేద ప్రజలను రాష్ట్ర ప్రభుత్వము వెంటనే ఆదుకుని తక్షణ సహాయము చేయాలని గుడిసె వాసులకు డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు ఈ ధర్నా కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు వీ రాజు రమేష్ పార్టీ నాయకులు మంజుల సబితా స్వప్న శృతి యాకమ్మ సురేష్ లాలు సాంబయ్య సమ్మయ్య బిల్ కిస్ కిరణ్ పాల్గొని ఎమ్మార్వో రవీందర్ రెడ్డికి మెమొరాండం ఇవ్వడం జరిగింది సమస్యల్ని చూసి సర్వే చేయిస్తానని అన్నారు

# జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న పోరిక దీపిక రాజేష్ కుమారుడు జషిన్ నాయక్, కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు





**ములుగు జిల్లా నవంబర్ 8 న్యూస్**

ములుగు జిల్లా మదనపల్లి గ్రామంలో పోరిక దీపిక రాజేష్ కుమారుడు జషిన్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, కోర్ర భారతి ధరమ్ సింగ్, లావుడియా సరిత గణపతి, పోరిక వనిత రవినాథ్, లావణ్య చరణ్ సింగ్, శిరీష రాందాస్, కైకాబాయి, జరుపుల రాధిక బాలు నాయక్, శశికాంత్, భూక్య పద్మ మల్ సూర్య, రేణుక రాజన్న, మౌనిక రమేష్, నునావత్ రజిత రాజన్న, చిట్టి వేణు, నిర్మల సారంగపాణి, రాజమ్మ చందు నాయక్, పోరిక రాజన్న, రవి, సునీల్, చరణ్ సింగ్, జరుపుల ప్రేమా లాలు నాయక్, విజయ రాజు నాయక్, రజిత రమేష్, మొదలైన వారు ( లక్కీ )జషిన్ నాయక్, కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది పోరిక దీపిక రాజేష్ ముద్దుల కుమారుడు జషిన్ నాయక్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు


## అమరావతి ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన క్రికెటర్ శ్రీచరణి.



**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 7**

శ్రీచరణిని అభినందించిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్.


## సంచలనమైన మాగంటి సునీత లేఖ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 7**

మాగంటి గోపినాథ్ తల్లి సంచలన ఆరోపణల వరుసలో మరో లేఖ కలకలం రేపుతోంది. మాగంటి గోపీనాథ్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు తల్లితో పాటు సోదరుడు సహా కుటుంబ సభ్యులెవరినీ ఆయనను చూసేందుకు లోపలికి అనుమతివ్వొద్దు అంటూ.. మాగంటి సునీత సెక్యూరిటీకి లేఖ రాసినట్లు.. ఒక లేఖ బయటకు వచ్చింది. ఎన్నికల ప్రచారం ముమ్మరం కావటంతో ఈ లెటర్ ఇప్పుడు హాట్ టాపికైంది. ఇప్పటికే మాగంటి సునీత– గోపీనాథ్ పెండ్లి చెల్లదని మాగంటి కొడుకు ఆరోపణలు చేశారు.

## నేటి నుంచి రెండు రోజుల పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటన..



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 7**

ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయంకు చేరుకోనున్న లోకేష్ ఆ తర్వాత రోడ్డు మార్గంలో కళ్యాణదుర్గంకు నారా లోకేష్ టీడీపీ నేతలతో సమావేశం కానున్న లోకేష్ సాయంత్రం 4 గంటల నుండి రాత్రి వరకు టీడీపీ నేతలతో సమావేశం ఉండే అవకాశం ఇవాళ 400 కార్లతో పుట్టపర్తి ఎయిర్‌పోర్ట్ నుండి భారీ ర్యాలీ.

## ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవం వేడుకలు




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

స్థానిక మండలంలోని జెడ్పీ హెచ్ ఎస్ ఆనందఖని పాఠశాలలో శుక్రవారం వందేమాతరం 150వ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా డిఇవో నాగ లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "భావి భారత పౌరులు నేటి విద్యార్థులే. కాబట్టి ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి. నేటి యువత సెల్‌ఫోన్ మరియు ఇతర వ్యసనాల బారిన పడకుండా, తమ లక్ష్యాలపై దృష్టి సారించాలి" అని సూచించారు. కార్యక్రమంలో ఎన్ సి సి విద్యార్థులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు.జిల్లా విద్యాశాఖ అధికారిణి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి నాగరాజు శేఖర్,పాఠశాల హెచ్ ఎం జి.లక్ష్మి, ఎన్ సి సి అధికారి బి.వీరు నాయక్, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్‌కు భారత్, శ్రీలంక ఆతిథ్యం.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 7**

2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు.. భారత్‌లో ఐదు, శ్రీలంకలో రెండు వేదికల్లో మ్యాచ్‌లు శ్రీలంకలోనే మ్యాచ్‌లు ఆడనున్న పాకిస్థాన్. మార్చి 8న అహ్మదాబాద్‌లో ఫైనల్ మ్యాచ్. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్ చేరితే.. శ్రీలంకలో ఫైనల్ మ్యాచ్ నిర్వహణ.

## పర్యావరణాన్ని కాపాడుకోకపోతే అనర్థమే

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బ్రెసిలీయా: పర్యావరణాన్ని కాపాడుకునేలా చర్యలు తీసుకోకపోతే అనర్థమేనని ఐక్యరాజ్యసమితి (యుఎన్) సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించాలి. బ్రెజిల్‌లోని బెలెమ్‌లో ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పు సమావేశాలు గురువారం నుంచి శుక్రవారం వరకూ జరిగాయి. ప్లీనరీ సెషన్ ప్రారంభోత్సవానికి హాజరైన యుఎన్ చీఫ్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పులను పట్టించుకో కపోవటంతో.. వేడి అనుహ్యంగా పెరుగుతుందని వివరించారు. ప్రపంచ దేశాల పాలకుల నిర్లక్ష్యం వల్ల వాతావరణంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. 2030 నాటికి ప్రపంచం 1.5 డిగ్రీల సెల్సియస్ వేడెక్కడం నిర్ణిత పరిమితిని దాటబోతోందని, కోలుకోలేని పరిణామాలతో తీవ్ర వేడి ఉండే ప్రమాదం పొంచి ఉందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. 'వాతావరణ వినాశనం నుంచి చాలా కార్పొరేషన్లు రికార్డు లాభాలను ఆర్జిస్తున్నాయి. లాబీయింగ్ కోసం బిలియన్ల కొద్దీ ఖర్చు చేయడం, ప్రజలను మోసం చేయడం, పురోగతిని అడ్డుకోవడమే' అని గుటెరస్ స్పష్టం చేశారు. అంతేకాదు 'పలు దేశాల నాయకులు ఈ స్థిర ప్రయోజనాలకు బందీలుగా ఉన్నారు.' అని కూడా చెప్పారు. శిలాజ ఇంధనాలకు సబ్సిడీ ఇవ్వడంలో దేశాలు ప్రతి సంవత్సరం సుమారు ట్రిలియను యుఎస్ డాలర్లను ఖర్చు చేస్తున్నాయి. అయితే నాయకులకు రెండు స్పష్టమైన ఎంపికలు ఉన్నాయని వివరించారు. అందులో 'మనం పర్యావరణ రక్షణకు నాయకత్వం వహించడాన్ని ఎంచుకోవచ్చు లేదా వినాశనానికి దారితీయవచ్చు.'అని గుటెరస్ అన్నారు.

# టీడీపీ నాయకుల ఘన స్వాగతం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 7**

భారత క్రికెటర్ చరణికి అభినందనలు భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఉమెన్స్ వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన తెలుగు తేజం చరణి కి టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. భారత జట్టులో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా పదునైన బంతులతో ప్రత్యర్థులకు చుక్కలు చూపించిన చరణి , వరల్డ్ కప్‌లో 9 మ్యాచుల్లో 14 వికెట్లు తీసి టీమిండియా తరఫున రెండో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచారు. వరల్డ్ కప్ విజయం అనంతరం రాష్ట్రానికి విచ్చేసిన చరణి ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి , మంత్రి సవిత , ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్నీ) , రాజ్యసభ సభ్యులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ గన్నవరం విమానాశ్రయంలో ఘనంగా స్వాగతించారు. భావి భారత బాలికలకు కలలు కనే ధైర్యాన్నిచ్చిన శ్రీ చరణి గారు మరిన్ని విజయాలతో దేశ గర్వకారణంగా నిలవాలని టీడీపీ నాయకులు ఆకాంక్షించారు.

## సత్యనారాయణ కాలనీలో అక్రమ వైన్స్ నిర్మాణం నిలిపివేత డిమాండ్







నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం నవంబర్ 8 మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో వైన్స్ షాప్ కోసం జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలంటూ కాలనీవాసులు మంగళవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మహిళలు, వృద్ధులు గణనీయంగా పాల్గొని ఆందోళనకు ఊపునిచ్చారు. కాలనీ పూర్తిగా నివాస ప్రాంతం (రెసిడెన్షియల్ జోన్) కావడంతో ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే సామాజిక సమస్యలు పెరుగుతాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణ పనులను తక్షణం ఆపేలా అధికారులను డిమాండ్ చేశారు. ధర్నాలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుదర్శన్ రెడ్డి, నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు, సత్యనారాయణ కాలనీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు కిషోర్, రవీందర్ రెడ్డి, చిరంజీవి, పుండరీకం, నాగరాజు, రెడ్యానాయక్, వెంకటేశ్వరరావు, సురేందర్ రెడ్డి, జంగారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 400 కుటుంబాలు నివసిస్తున్న ఈ కాలనీలో ప్రజల జీవనోపాధికి భంగం కలిగించే వైన్స్‌ను ఏ విధంగానూ అంగీకరించబోమని మహిళలు హెచ్చరించారు. నిర్మాణం కొనసాగితే రేపటి నుంచే అక్కడ టెంట్ వేసుకుని నిరవధిక ధర్నాకు సిద్ధమవుతున్నట్టు తెలిపారు. అక్రమ వైన్స్ నిర్మాణాన్ని వెంటనే ఆపి ప్రజల డిమాండ్లకు స్పందించాలని బాధ్యత వహించే అధికారులను నివాసితులు కోరారు.

ఆదిత్య నగర్‌లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం...

నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా కీసర మండల్ దమ్మాయిగూడ నవంబర్ 7

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో ఈరోజు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించబడింది. కాలనీ అంతటా చెత్త తొలగింపు, డ్రైయిన్‌ల శుభ్రపరిచే పనులు, రోడ్ల శుభ్రత తదితర కార్యక్రమాలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, ఆదిత్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పారిశుధ్య కార్యక్రమంలో సుమారు 30మంది పారిశుధ్య కార్మికులు, ఒక జెసిబి మరియు రెండు ట్రాక్టర్లు పాల్గొని విస్తృతంగా పనులు నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి కాలనీ పరిశుభ్రతపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ప్రజల సహకారంతో దమ్మాయిగూడ మరింత స్వచ్ఛంగా, హరితంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయి" అని తెలిపారు.

## ఆదిత్య నగర్‌లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం...





నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా కీసర మండల్ దమ్మాయిగూడ నవంబర్ 7 దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో ఈరోజు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించబడింది. కాలనీ అంతటా చెత్త తొలగింపు, డ్రైయిన్‌ల శుభ్రపరిచే పనులు, రోడ్ల శుభ్రత తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, ఆదిత్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పారిశుధ్య కార్యక్రమంలో సుమారు 30మంది పారిశుధ్య కార్మికులు, ఒక జెసిబి మరియు రెండు ట్రాక్టర్లు పాల్గొని విస్తృతంగా పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి కాలనీ పరిశుభ్రతపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ప్రజల సహకారంతో దమ్మాయిగూడ మరింత స్వచ్ఛంగా, హరితంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయి" అని తెలిపారు.

## గుంటూరులో 10, 11 తేదీల్లో వాటర్ షెడ్ కాన్ఫరెన్స్

న్యూఢిల్లీ బ్యూరో : ఈ నెల 10, 11 తేదీల్లో గుంటూరులో నేషనల్ వాటర్ షెడ్ కాన్ఫరెన్స్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ పరిధిలోని భూ వనరుల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించనున్నాయి. శుక్రవారం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రకటన విడుదల చేసింది. ఈ సమావేశంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (పిఎంకెఎస్‌వై) 2.0 వాటర్‌షెడ్ అభివృద్ధి భాగం అమలు పురోగతిని సమీక్షిస్తారు. చింతన్–2026 నుంచి భవిష్యత్తులో అమలు చేయబోయే వాటర్‌షెడ్ అభివృద్ధి పథకం విధానంపై వివిధ భాగస్వామ్య పక్షాలతో సమీక్షించడం, అవగాహన, ప్రజల భాగస్వామ్యం పెంచడానికి 'వాటర్‌షెడ్ మహోత్సవ్' ప్రారంభించనున్నారు.

## -జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గేయాన్ని సామూహికంగా ఆలపించారు.







**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 7**

బంకించంద్ర ఛటర్జీ రచించిన"వందే మాతరం" జాతీయ గీతం 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం గేయాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలసి ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గేయాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టిఎస్ఎస్ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాతృభూమి గీతం "వందే మాతరం" రచయిత బంకించంద్ర చటర్జీ రచించిన స్ఫూర్తిదాయక గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి...





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నివాస్ న్యూస్ నవంబర్ 7 ప్రతినిధి:- వందే మాతరం 150 ఏళ్ల వేడుకలు నాగారం మున్సిపాలిటీలో కమిషనర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాతృభూమి గీతం "వందే మాతరం" రచయిత బంకించంద్ర చటర్జీ రచించిన స్ఫూర్తిదాయక గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. నాగారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు కలిసి "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఇట్టి కార్యక్రన్ని దేశభక్తి ఉత్సాహంతో ఎస్. భాస్కర్ రెడ్డి కమిషనర్‌లి మాట్లాడుతూ, "ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 7న ఉదయం 10 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 'వందే మాతరం' గీతాన్ని సామూహికంగా గానం చేయడం దేశప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది. ప్రతి పౌరుడు భారత మాత పట్ల గౌరవం, గర్వం కలిగి ఉండాలి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి. నాగిరెడ్డి మేనేజర్, బి. నాగేశ్వరరావు రెవెన్యూ అధికారి, కార్యాలయ సిబ్బంది మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సత్యనారాయణ కాలనీలో వైన్స్ వివాదం : అనుమతులు ఉన్నప్పటికీ అడ్డంకులు - యజమానుల ఆవేదన






నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం నవంబర్ 7 నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ రోడ్ నంబర్ -1లో ఇటీవల అనుమతులు పొందిన వైన్స్ షాప్‌పై కొందరు కావాలనే అడ్డంకులు సృష్టిస్తున్నారని వైన్స్ యజమానులు ఆరోపించారు. గురువారం మీడియా సమావేశంలో వైన్స్ యజమాని పవన్ రెడ్డి తమ సమస్యలను వివరించారు. అధికార అనుమతుల మేరకే వైన్స్ ఏర్పాటు ఎమ్‌కేజీ -73, నాగారం మున్సిపాలిటీ వైన్స్ నంబర్%-%1 లక్కీ డ్రాలో తాము ఈ షాపును పొందామని పవన్ రెడ్డి తెలిపారు. ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం 100 మీటర్ల దూరంలో పాఠశాలలు, ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు లేని కమర్షియల్ ప్రాంతంలోనే వైన్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 30-40 ఫీట్ల రోడ్లపై ఇప్పటికే పలు వైన్స్ ఉన్నప్పటికీ వాటిపై ఎలాంటి చర్యలు జరగకపోవడం విచారకరమని పేర్కొన్నారు.ల రాజకీయ ప్రయోజనాలే కారణమా? కొంతమంది రాజకీయ నాయకులు వ్యక్తిగత స్వలాభం కోసం తమ వ్యాపారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని పవన్ రెడ్డి ఆరోపించారు. అన్ని ప్రభుత్వ అనుమతులు పొందినప్పటికీ తమపై కుట్రపూర్వకంగా ఆందోళనలు రెచ్చగొట్టుతున్నారని అన్నారు. కాలనీవాసుల అభ్యంతరాలకు సమ్మతి చుట్టుపక్కల కాలనీవాసులు కొన్ని సూచనలు చేసినట్లు పేర్కొంటూ వాటన్నింటినీ అంగీకరిస్తున్నామని వివరించారు. ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద వాచ్‌మెన్ నియామకం. ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు. సీసీ కెమెరాల ఏర్పాటు అదనంగా, సీసీ కెమెరాల యాక్సెస్‌ను నేరుగా పోలీసులకు అందిస్తామని తెలిపారు. ఉద్దేశపూర్వక ధర్నాలు? పవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ು "కాలనీ ప్రజలు రాకపోయినా సరే, బయటివారిని డబ్బులు ఇచ్చి తీసుకొచ్చి రోడ్డుపై కూర్చోబెట్టి ధర్నాలు చేయిస్తున్నారు. మమ్మల్ని లక్ష్యంగా చేసుకుని కుట్రలు చేస్తున్నా, మేము కూడా ఎక్సైజ్ అధికారులకు, జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసేందుకు వెనుకాడము" అని హెచ్చరిక జారీ చేశారు. తమ వైన్స్‌కు ఒక వైపు 2000 గజాల ఖాళీ భూమి, మరో వైపు 4000 గజాల భూమి ఉండి, మధ్యలో ఎలాంటి నివాస ప్రాంతం లేదని పవన్ రెడ్డి స్పష్టం చేశారు. అయినప్పటికీ అవాస్తవ ప్రచారంతో తమ వ్యాపారాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు దూరం "మేము మా వ్యాపారం కోసం వచ్చాం. ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేదు. వైన్స్ ఇష్యూని రాజకీయీకరించొద్దు" అని పవన్ రెడ్డి స్పష్టం చేశారు. సత్యనారాయణ కాలనీలో వైన్స్ షాప్ వివాదం రోజురోజుకు ఉధృతమవుతోంది. ఒకవైపు ప్రభుత్వ అనుమతులతో వ్యాపారం చేస్తున్నామని యజమానుల వాదన, మరోవైపు మహిళలు%-%స్థానిక నివాసితుల నిరసనలు%ొ% పరిస్థితి ఏ దిశకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.

# హైదరాబాద్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నివాసంలో సోదాలు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 7**

మోతీనగర్‌లోని ఇంట్లో సోదాలు చేస్తున్న ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్. ఎమ్మెల్సీ రవీందర్‌రావు నివాసంలోనూ సోదాలు. కూకట్‌పల్లి బీఎస్పీ కాలనీలో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ సోదాలు. ఎలక్షన్ కోడ్ అమలులో లేని ప్రాంతంలో ఎలా సోదాలు చేస్తారని రవీందర్‌రావు ఆగ్రహం. జూబ్లీహిల్స్ బైపోల్ నేపథ్యంలో భారీగా డబ్బు నిల్వ చేసినట్లు ఆరోపణ.

# ఏటా 51 మి.మీ వేగంతో కుంగిపోతున్న ఢిల్లీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 7**

దేశ రాజధాని ఢిల్లీ అత్యంత వేగంగా కుంగిపోతున్న నగరంగా మారుతోందని తాజా అధ్యయనం వెల్లడించింది. ఏటా 51 మిల్లీమీటర్ల చొప్పున భూమి కుంగిపోతుందని పేర్కొంది. దీనికి ప్రధాన కారణం భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడేయడమేనని శాస్త్రవేత్తలు గుర్తించారు. దీనివల్ల వేలాది భవనాలతో పాటు 17 లక్షల మంది నివాసితులు ప్రమాదంలో పడ్డాయని, రాబోయే 30-50 ఏళ్లలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పరిశోధకులు హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రముఖ సైన్స్ జనరల్ 'నేచర్' ప్రచురించింది.

# ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తాండ్ర.మధుకర్






**నివాస్ న్యూస్ అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఉపవిభాగం పరిధిలోని పలు ఏజెన్సీ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు తాండ్ర.మధుకర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ భవనాలు, బీటీ రహదారులు,సమాజ భవనాలు,గిరిజన వసతి గృహాలు,గిరిజన శాఖ ఉపవిభాగ కార్యాలయాలను పరిశీలించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన అభివృద్ధి పనులను పారదర్శకంగా త్వరితగతిన పూర్తి చేయాలని

ఉప ఇంజనీరు బాపనయ్య, సహాయక ఇంజనీరులు యశ్వంత్,ప్రసాద్, సుబ్బరాజు లకు ఆయన సూచనలు చేశారు.అనంతరం గుబ్బల మంగమ్మ ఆలయాన్ని దర్శించుకున్న గిరిజన శాఖ ఇంజనీరింగ్ అధికారులు.

# నేడు వీధి కుక్కల పై సుప్రీంకోర్టు తీర్పు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 07**

వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో విద్యా సంస్థలు, ఆసుపత్రులు, క్రీడా సముదాయాలు, బస్ డిపోలు, రైల్వే స్టేషన్ల నుంచి వీధి కుక్కలను తీసుకెళ్లాలని చెప్పింది. ఆయా ప్రాంగణాల్లో ఉన్న అన్ని కుక్కలను పట్టుకుని శస్త్రచికిత్స చేయించి, వ్యాక్సిన్ వేయించాలని చెప్పింది. శస్త్రచికిత్స తర్వాత వాటిని అదే ప్రదేశాల్లో విడిచిపెట్టరాదని స్పష్టం చేసింది. ఎందుకంటే, శస్త్రచికిత్స తర్వాత వాటిని అదే ప్రదేశాల్లో విడిచిపెడితే సుప్రీంకోర్టు ఇస్తున్న ఆదేశాల ఉద్దేశం వ్యర్థమవుతుందని చెప్పింది. వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రజా భద్రతకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తు లు జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతా, ఎన్వీ అంజారియాతో కూడిన బెంచ్ వీధి కుక్కల కాట్ల కేసులపై విచారణ జరుపుతూ ఈ ఆదేశాలు జారీ చేసింది. వీధి కుక్కల కేసులో పూర్తి తీర్పు త్వరలోనే వెలువడనుంది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు రెండు వారాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, వైద్య సంస్థలు, ప్రజా రవాణా కేంద్రాలు, క్రీడా మైదానాలను గుర్తించాలని, 8 వారాల్లో వాటిని ఫెన్సింగ్‌లతో కాపాడాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రతి ప్రాంగణానికి పర్యవేక్షణ బాధ్యత కలిగిన అధికారి ఉండాలని, స్థానిక మున్సిపల్ సంస్థలు, పంచాయతీలు మూడు నెలలపాటు తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని తెలిపింది.

# తెలంగాణలో కొనసాగుతున్న కాలేజీల బంద్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్**

నవంబర్ 7 తెలంగాణలో రాష్ట్రంలో ప్రైవేటు ఉన్నత విద్యాసం స్థల బంద్ కొనసాగుతుంది. ప్రభుత్వంతో చర్చల ప్రక్రియ కొనసాగినా.. ఫలితం మాత్రం కనిపించడం లేదు. ఇటూ ప్రభుత్వం అటూ ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు పట్టువీడకపోవడంతో అర్ధాంతరంగా చర్చలు ముగిశాయి. మరో వైపు ఆందోళనను ఉధృతం చేసేందుకు ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల ఫెడరేషన్ సిద్ధమవుతోంది. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్?మెంట్ బకాయిల కోసం ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు బంద్ పాటిస్తున్నాయి. 2వేలకు పైగా వృత్తివిద్యా కాలేజీలతో పాటు పీజీ, డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయి. కీలకమైన సెమిస్టర్ పరీక్షలను సైతం మెజార్టీ కాలేజీలు బహిష్కరించా యి. గత నాలుగు రోజులుగా బంద్ విజయవంతంగా కొనసాగుతోంది. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల్లో యాభై శాతం నిధులు ఇస్తే కానీ సమ్మె విరమించే ప్రశ్న లేదని స్పష్టం చేశాయి. మంగళవారం ప్రభుత్వం చర్చలకు పిలిచింది. కానీ ప్రభుత్వం మాత్రం ఎలాంటి నిర్ణయం వెల్లడించకపోవ డంతో తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించాయి. రేపు శనివారం ఎల్బీ స్టేడియంలో దాదాపు 30 వేల మంది అధ్యాపకులతో సాంత్వన సభ నిర్వహించేం దుకు సిద్ధమవుతున్నాయి

# ఏపీలో 264 పోలీస్ ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్



**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 7**

ఏపీఎస్పీ (ఏపీ ఎస్. పి)లో మొత్తం 264 పోలీస్ ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో 19 ఎస్ఐ మరియు 245 కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. ఈ భర్తీ ప్రక్రియను 2026-27లో 10 ఎస్ఐ, 125 కానిస్టేబుల్.. 2027-28లో 9 ఎస్ఐ, 120 కానిస్టేబుల్ చొప్పున రెండు విడతలుగా పూర్తి చేస్తారు. పోలీసు నియామక మండలికి ఆర్థిక శాఖఅనుమతి ఇవ్వడంతో త్వరలో నోటిఫికేషన్విడుదల కానుంది.

# అరెస్ట్ సమయంలో లిఖితపూర్వకంగా కారణాలు తెలపాల్సిందే

న్యూఢిల్లీ : **నివాస్ న్యూస్ ప్రతినిధి** పోలీసులు ఆరెస్టు చేసే సమయంలో దానికిగల కారణాలను తప్పనిసరిగా లిఖితపూర్వకంగా తెలపాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. గురువారం దీనికి సంబందించిన తీర్పును ధర్మాసనం వెలువరించింది. అరెస్ట్‌కు గల కారణాలను అరెస్టు చేసిన వ్యక్తికి తనకి అర్థం అయ్యే భాషలో లిఖితపూర్వకంగా ఇవ్వకుండా అదుపులోకి తీసుకోవడం, రిమాండ్‌కు పంపడం చట్ట విరుద్ధమని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది.. " అరెస్టు చేసిన వ్యక్తికి అర్థంకాని భాషలో తెలపటం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 22 ప్రకారం వ్యతిరేకం, అర్థం కాని భాషలో తెల్పడం రాజ్యాంగ రక్షణను భ్రాంతిగా మారుస్తుందని, అలాగే ఆర్టికల్ 21, 22 ప్రకారం వ్యక్తిగత స్వేచ్ఛను ఉల్లంఘించడమేనని " కోర్టు వ్యాఖ్యానించింది. దీని వల్ల దర్యాప్తు సంస్థలకు ఉపయోగం జరుగుతుందని తెలిపింది.

# ఎస్ఐఆర్‌పై 11న అత్యవసర విచారణ : సుప్రీం

న్యూఢిల్లీ : బీహార్‌లో ప్రారంభించిన తొలిదశ, దేశవ్యాప్తంగా ప్రారంభమైన రెండో దశ ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్)లపై ఈ నెల 11న విచారణ జరుపుతామని, పిటిషనర్ల వాదనలను వింటామని సుప్రీంకోర్టు శుక్రవారం తెలిపింది. జూన్ 24న బీహార్ శాసనసభ ఎన్నికలకు ముందు ప్రారంభించిన, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, పుదుచ్చేరి సహా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 51 కోట్ల మంది ఓటర్లకు సంబంధించి ఈ నెలలో ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అమలు చట్టబద్ధతపై వివరణాత్మక వాదనలపై విచారణ అత్యవసరమని నిర్ణయించింది. న్యాయమూర్తులు సూర్యకాంత్, జారుమాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, నేహా రాఠీ మౌఖికంగా

# ఘనంగా హాకీ శతాబ్ది వేడుకలు కొత్తగూడెంలో



నివాస్ న్యూస్ కొత్తగూడెం హాకీ భారత్ ప్రారంభమై వందేళ్లు పూర్తైన సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో హాకీ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ రాజేందర్ న్యాయమూర్తి గారు హాజరై ప్రసంగించారు. హాకీ ఆట దేశ క్రీడగా ఉన్న గౌరవం, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపు అవసరాన్ని ప్రస్తావించారు. ఈ వేడుకలో శ్రీ సతీష్ కండెల్‌వాల్ (ఇల్లందు), పునియా నాయక్, బి.భారతి,రాజకుమారి, రాజమణి లు సఖి బృందం సభ్యులుగ పాల్గొన్నారు. అదేవిధంగా ప్యారా న్యాయ స్వచ్ఛంద కార్యకర్తలు కూడా పాల్గొని హాకీ శతాబ్ది ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# రేవంత్ రెడ్డి సినిమా హీరోలను జైల్లో పెట్టారు! హరీశ్ రావు

**ఓట్ల కోసం ఈరోజు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారని విమర్శకాంగ్రెస్‌కు ఓటేస్తే మూడేళ్ళ నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరిక**

**రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో నలుగురు సోదరులు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా**

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 7

సినిమా హీరోలను జైల్లో పెట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు సినిమా కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన 'మీట్ ది ప్రెస్'లో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మూడేళ్ల పాటు నరకయాతన తప్పదని హెచ్చరించారు. వికాసానికి, విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలు తమకు ఏది కావాలో తేల్చుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో నలుగురు సోదరులు మాత్రమే సంతోషంగా ఉన్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను రేవంత్ రెడ్డి విస్మరించారని ధ్వజమెత్తారు. ప్రజలను బ్లాక్‌మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే రేషన్ కార్డులు ఆగిపోతాయని, పెన్షన్ పెరగదని చెప్పడం సరికాదని హితవు పలికారు. కంటోన్మెంట్‌లో 6 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఏమయ్యాయో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని విమర్శించారు. రెండేళ్లుగా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వని కాంగ్రెస్, జూబ్లీహిల్స్ ఎన్నికలు వచ్చాయని




ఇప్పుడిచ్చిందని ఆరోపించారు. పీజేఆర్ మీద రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అంతగా అభిమానం ఉంటే 2023లో పీజేఆర్ కుమారుడికి టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని ప్రశ్నించారు.

# గ్రహణం వీడాలి కేసీఆర్ రావాలికేటీఆర్

**రాష్ట్రానికి, హైదరాబాద్‌కు కాంగ్రెస్ పాలన గ్రహణంలా పట్టిందన్న కేటీఆర్ తమ పదేళ్ల పాలనలో హైదరాబాద్ అభివృద్ధి అప్రతిహతంగా సాగిందని వెల్లడి**

**రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నగరం కీర్తి మసకబారిందని విమర్శ**

హైదరాబాద్, నివాస్ న్యూస్ నవంబర్ 07

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి, ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి పట్టిన గ్రహణం వీడాలంటే మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఈరోజు తన ఎక్స్ ఖాతాలో ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధి అప్రతిహతంగా కొనసాగిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ పదేళ్లలో ఐటీ, ఫార్మా సహా అన్ని రంగాలు వేగంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెల్లువెత్తాయని, శాంతిభద్రతల పరిరక్షణ నుంచి పర్యావరణ పరిరక్షణ వరకు ప్రతీ అంశంలోనూ తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందని పేర్కొన్నారు. ఆ అభివృద్ధి ఫలాలు నగరంలోని ప్రతి పౌరుడికీ అందాయని, హైదరాబాద్ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టామని ఆయన కొనియాడారు. అయితే, గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నగరం కీర్తి మ




# వందే మాతరానికి 150 ఏళ్లు ఒక సామాజిక పౌరుడిగా నా సందేశం

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 7

శుక్రవారం రోజు మన దేశానికి ఎంతో గౌరవదాయకమైన రోజు. మన స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తి ఇచ్చిన, మన హృదయాల్లో దేశభక్తిని వెలిగించిన "వందే మాతరం" గేయానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. ఈ గేయాన్ని 1875లో బంకించంద్ర ఛటర్జీ రాశారు. ఆ రోజుల్లో ఈ పాటను పాడటం అంటే బ్రిటిష్ పాలకులకు ఎదురు నిలబడటం. మన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న వీరులు ఈ గేయాన్ని గట్టిగా పాడుతూ, దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించారు. అందుకే ఈ రెండు పదాలు వందే మాతరం మనకెప్పుడూ గర్వకారణం. ప్రభుత్వం ఈ శతాబ్ది వేడుకలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఈరోజు ఉదయం 9:50కు మనమందరం ఒకేసారి వందేమాతరాన్ని పాడి, మన దేశానికి గౌరవం తెలియజేస్తున్నాం. మన రాష్ట్రంలో కూడా ప్రతీ కార్యాలయం, ప్రతీ పాఠశాల, ప్రతీ గ్రామంలో ఈ కార్యక్రమం జరుగుతోంది. మన గ్రామం నుండి మనమూ ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నాము అనేది చాలా ఆనందకరం. మన భారత దేశం మన తల్లి. ఆమె మనకు అన్నీ ఇచ్చింది నేల, నీరు, గాలి, సంస్కృతి, గౌరవం. అలాంటి తల్లికి వందనము చేసే పుణ్యక్షణం ఇది. వందే మాతరం అంటే "ఓ తల్లీ, మాతృభూమీ! నీకు నమస్కారం".



# ర్యాగింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

## యువతే దేశ భవిష్యత్తు చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఎదగాలి

జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 7

కొండగట్టు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్. పి.అశోక్ కుమార్, ఐపీఎస్ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. "విద్య అనేది కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాదు, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి ఉపయోగపడే ఆధ్యాత్మిక శక్తి అని ప్రతి విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, కష్టపడి చదువుకోవడం, ముఖ్యమని" అన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలను అలవరచుకోవాలి," అని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు కాబట్టి, వారు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేయకుండా, దానిని నేర్చుకోవడానికీ, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికీ వినియోగించుకోవాలని సూచించారు.సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, తెలియని లింకులు, ఫేక్ ఐడీలకు స్పందించకూడదని సూచించారు. కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడిక, ప్రవర్తన పట్ల శ్రద్ధ వహించాలని ఎస్పీ గారు సూచించారు. సీనియర్లు– జూనియర్లు అనే తేడా లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించాలని,





ర్యాగింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని, సమాజంలో ఆదర్శవంతులుగా నిలవాలని అన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకం భవిష్యత్తును నాశనం చేస్తుందని ఈలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందివ్వాలని తెలిపారు. విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని,కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు.

# ఆర్టీసీ బస్సుకు తప్పిన మరో ఘోర రోడ్డు ప్రమాదం?

హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 7వరస రోడ్డు ప్రమాదాలు ఆందోళనకు గురిచేస్తున్నా యి ఇప్పటికే చేవెళ్ల బస్సు, టిప్పర్, ప్రమాదం మిగిల్చిన విషాదం మరవక ముందే మరికొందరు డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను భయాందో ళనకు గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో శుక్రవారం ఉదయం మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ బెంగుళూరు జాతీయ రహదారి పై ఆరాంఘర్ కూడలి వద్ద ఆర్టీసీ బస్సును అదుపు తప్పి డిసిఎం వ్యాన్ ఢీకొట్టింది. ఒక్కసారిగా జరిగిన ప్రమాదంతో బస్సులోని ప్రయాణీకులు హహాకా రాలు చేశారు. స్థానికుల కథనం ప్రకారం. షాద్ నగర్ డిపోకు చెందిన టిఎస్07యుఎం–0713 నంబరు గల బస్సు శుక్రవారం ఉదయం ప్రయాణీకులతో ఆరాంఘర్ కు వచ్చింది. ఆరాంఘర్ ఆగిన బస్సు ను ట్రాఫిక్ సిగ్నల్ వద్ద గ్రీన్ పడడంతో డ్రైవర్ ముందుకు నడిపాడు. అదే సమయంలో వెనుక వైపు నుంచి వేగంగా దూసుకువచ్చిన కెఎ29సి– 2138 నంబరు గల డిసిఎం




లారీ అదుపు తప్పి బస్సును ఢీకొట్టింది. బస్సు వేగంగా లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఒక్కసారిగా జరిగిన సంఘటనలో ప్రయాణీ కులు హహాకారాలు చేశారు. అది గమనించిన స్థానికులు ప్రయాణీకులను రక్షితంగా కిందకు దింపారు. గాయపడిన ప్రయాణికు లను ఆస్పత్రికి తరలిం చారు. ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నాలుగు రోజులు వైన్స్ షాపులు బంద్!

హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 7 జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు సమయం ఆసన్నమవు తోంది. ఈనెల 11వ తేదీన జూబ్లీహిల్స్ బైపోల్స్ జరగనున్నాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఆ నియోజకవర్గం మొత్తం మద్యం దుకా ణాలు బంద్ కానున్నాయి. బైపోల్స్ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆంక్షలు విధించారు. నవంబర్ 9వ తేదీ నుంచి నవంబర్ 12వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు జూబ్లీహిల్స్ నియోజ కవర్గం పరిధిలో ఉన్న అన్ని మద్యం దుకాణాలు మూతపడనున్నాయి జూబ్లీ హిల్స్ పరిధిలో ఎన్నికలు11వ తేదీన జరగనుండగా.. 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు మళ్ళీ మద్యం దుకాణాలు ఓపెన్ కానున్నాయి. ఇక ఈనెల 14వ తేదీన జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి జరగనుంది. ఇక ఆ రోజు కూడా నియోజకవర్గం మొత్తం మద్యం దుకాణా లను బంద్ చేయనున్నారు. మరోవైపు.. జూబ్లీహిల్స్



ఉపఎన్నిక చాలా ఖరీదుగా మారిందని వార్తలు వెలువ డుతున్నాయి. ప్రధానంగా ఇందులో విజయం సాధించాలని అధికార కాంగ్రెస్ పార్టీ ఉవ్విళ్లూరు తుండగా.. సిట్టింగ్ సీటును ఎలాగైనా దక్కించుకోవా లని బీఆర్ఎస్ పార్టీ పావులు కదుపుతోంది. ఇక హైదరాబాద్‌లో పట్టు ఉందని నిరూపించుకునేం దుకు తాము గెలిచితీరాల నే పట్టుదలతో బీజేపీ కూడా అస్త్రశస్త్రాలు సిద్ధం చేస్తోంది.

# భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 7

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ రాబోయే ఎన్నికల నేపథ్యంలో, ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది తాళ్లూరి దిలీప్ భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత దశాబ్ద కాలంగా న్యాయవాదుల సంక్షేమం, న్యాయ వ్యవస్థ సంస్కరణలు మరియు వృత్తి పరిరక్షణ కోసం చేసిన కృషులు, ప్రతినిధిత్వాలు మరియు సాధించిన విజయాలు గురించి వివరించారు. న్యాయవాది తాళ్లూరి దిలీప్ చేసిన ప్రధాన కృషులు క్రింది విధంగా ఉన్నాయి న్యాయవాదుల సంక్షేమం మరియు చట్టపరమైన సంస్కరణల కోసం చేసిన ప్రతినిధిత్వాలు

1. 41A CrPC / 35(3) బి.ఎన్.ఎస్ ఎస్ సవరణ అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించి, లా సెక్రటరీకి నివేదిక సమర్పించారు. ఆ తర్వాత లా సెక్రటరీ అసెంబ్లీలో ఆ అంశాన్ని ప్రస్తావించగా, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంటులో ప్రస్తావించారు.

2. అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ – యునైటెడ్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా క్యాష్‌లెస్ వైద్యం కోసం ఆసుపత్రుల సంఖ్య పెంచాలని తొలి ప్రతినిధిత్వం చేశారు.

# డయాబెటిస్, ఒబెసిటీ ఉంటే అమెరికా వీసా కష్టమే!

వాషింగ్టన్: అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసదారులపై కఠిన నిబంధనలతో ట్రంప్ బెంబేలెత్తిస్తున్నారు. హెచ్1 బి వీసా, గ్రీన్‌కార్డులపై ఆంక్షలు పెట్టిన అమెరికా అధ్యక్షుడు తాజాగా మరో షాక్ ఇచ్చేలా మార్గదర్శకాలు జారీ చేసినట్లు సమాచారం. సమాజంలోని ప్రజల జీవనశైలి మారటంతో డయాబెటిస్, ఒబెసిటీ బారిన పడుతున్నారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి వ్యాధులున్న వారి వీసాలను తిరస్కరించేలా కొత్త నిబంధనలను రూపొందించారు. ఈ మేరకు అమెరికా ఎంబసీలు, కాన్సులర్ కార్యాలయాలకు యుఎస్ విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

ఆరోగ్యస్థితిపై ఇమ్మిగ్రేషన్ అధికారుల పరిశీలన

సాధారణంగా అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఆరోగ్య స్థితిని ఇమ్మిగ్రేషన్ అధికారులు పరిశీలిస్తారు.

టిబి వంటి అంటువ్యాధులు ఉన్నాయో లేదో స్క్రీనింగ్ చేస్తారు. అయితే ఈ నిబంధనలను తాజాగా సవరించారు. మరిన్ని వ్యాధులను ఈ జాబితాలో చేరుస్తూ మార్గదర్శకాలు రూపొందించారు. అంటే.. ఇకపై వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వలసదారుల మెడికల్ హిస్టరీపై అధికారులు మరింత నిఘా పెట్టనున్నారు. వారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారా? వారిని అమెరికాలోకి అనుమతిస్తే ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడనుందా?